

పెట్టుబడిదారీ విధానంలో ప్రజాస్వామ్యం నేతి బీరకాయ నెయ్యి వంటిదే..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: పెట్టుబడిదారీ విధానంలో ప్రజాస్వామ్యం నేతి బీరకాయలో నెయ్యి వంటిదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి అన్నారు. విఐ లెనిన్ శతవర్ధంతి ముగింపు సందర్భంగా తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో 'పెట్టుబడి ప్రజాస్వామ్యం' అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి మాట్లాడుతూ నేటి పెట్టు దారీ విధానంలో ప్రజాస్వామ్యం నేతి బీరకాయలో నెయ్యి వంటిదన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరింత నియంతృత్వంగా ప్రజల హక్కులపై దాడి చేస్తోందన్నారు. కొత్త పెట్టుబడుదారులకు ఇతోధికంగా లాభం చేస్తూ అనేక రాయితీలు కల్పిస్తూ భారత ప్రజానీకాన్ని అన్ని రకాలా దోపిడీ చేస్తోందని విమర్శించారు. 2014 వరకు అధమ స్థాయిలో ఉన్న అదాని నేడు ప్రపంచ కుబేరుడు ఎలా అయ్యాడని ప్రశ్నించారు. విద్యుత్తులో, పోర్టులలో, విమానాశ్రయాల్లోనూ ఆయనకి ప్రభుత్వం తరపున ప్రత్యేక రాయితీలు ఇవ్వడం, బ్యాంకు రుణాలు రద్దు చేయడం వంటి కారణంగా ఆయన ఆస్తి నేడు 12 లక్షల కోట్లకి ఎగబాకిందని తెలిపారు. ఆనాడు లెనిన్ రష్యాలో పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా మారి ప్రపంచాన్ని ఏ విధంగా దోపిడీ చేస్తుందో అధ్యయనం చేసి రష్యా ప్రజానీకాన్ని సమీకరించి మొట్టమొదటి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేసిన మహానేత అని కొనియాడారు. నేడు మన దేశంలోనూ కార్మిక వర్గం, రైతాంగం, ఇతర శ్రామిక జనం ఏకమై పెట్టుబడిదారీ విధానాన్ని ఎదిరించి పోరాడితేనే విముక్తి లభిస్తుందని తెలిపారు. ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల వల్ల ప్రజలకి ఒరిగిందేమీ లేదని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న ప్రజాస్వామిక హక్కులను అడుగడుగునా కాలరాస్తున్న వైనాన్ని ప్రజలందరూ తమ అనుభవంలో చూస్తున్నారన్నారు. రైతాంగం కార్మిక వర్గం పోరాడి నల్ల చట్టాలను రద్దు చేసుకున్న పోరాటాన్ని

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి

ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నుండి సిబిఐ, ఈడి, కోర్టులు ఒకటేమిటి అన్ని వ్యవస్థలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మోడీ మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ప్రపంచంలో కుబేరుల సంఖ్య పెరగడమే కాక వారి ఆస్తి 70 శాతం పైగా పెరిగిందంటే దోపిడీ తీవ్రత ఎంత ఉందో అర్థమవుతుందని తెలిపారు. యూరోపియన్ దేశాలు, అమెరికా ప్రపంచాన్ని శాసిస్తూ మూడో ప్రపంచ దేశాలను పీడిస్తున్నాయని యుద్ధాలకు ఒడిగడుతున్నాయని తెలిపారు. లెనిన్ ఆదర్శంగా ఎన్ని కష్టాలు వచ్చినా బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మించి దోపిడీ వర్గాలపై పోరాటం ద్వారా విజయం సాధించాలని ఆమె వామపక్ష శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, టి సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ సభ్యులు పి సాయి లక్ష్మి, మాధవకృష్ణ నగర కార్యదర్శి కే వేణుగోపాల్ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపడతారు.. పరిపాలన గాలికి వదిలేస్తారు..

- ఇదీ హథీరాంజీ మఠం ఇన్‌ఛార్జీల తీరు
- మఠం భూముల రక్షణకు పటిష్టమైన వ్యవస్థ ఏదీ?

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): హథీరాం బావాజీ మఠం పరిపాలన నేడు గాడి తప్పుతోందా? మఠాధిపతిగా గతంలో కొనసాగిన అర్జున్ దాస్ ఆర్థిక అవకతవకల నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో రమేష్ నాయుడును ఫిట్ పర్సన్‌గా రెగ్యులర్ అధికారిగా నియమించి ఆయన డిప్యూటేషన్ కాలం పూర్తి అయ్యేవరకు మఠం భూములను అనేక కబ్జాల నుండి కాపాడడానికి రాజకీయ విమర్శలు ఎదురైనా వీరోచిత పోరాటం చేసి మఠం భూములను కాపాడి చురుకైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన డిప్యూటేషన్ కాలం పూర్తి అయ్యి మాతృశాఖకు బదిలీ కావడంతో ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందిన కనకదుర్గమ్మ గుడి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెఎస్ రామారావును ఇన్‌ఛార్జి పరిపాలన అధికారిగా ప్రభుత్వం నియమించింది. పరిపాలన అధికారిగా కె.ఎస్ రామారావు ఆగమేఘాలపై బాధ్యతలను చేపట్టి అటు తర్వాత మఠం పరిపాలన వ్యవహారాల్లో నేరుగా పాల్గొన్న సంఘటనలు వేళ్లపై లెక్కపెట్టవచ్చు. సిబ్బంది మఠం అవసరాల కోసం నిధుల మంజూరుకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేయించుకోవాలన్నా ఆయన తిరుపతికి రాకపోవడంతో మఠం సిబ్బంది విజయవాడకు ఆ ఫైళ్లను మోసుకెళ్లి సంతకాలు చేయించుకుని తిరిగి తిరుపతికి వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. డిసెంబర్ 2024న కేస్ రామారావు ఉద్యోగ విరమణ పొందడంతో ఇటీవల దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ శ్రీకాళహస్తి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాపిరెడ్డిని హథీరాంజీ మఠం ఇన్‌ఛార్జి పరిపాలన అధికారిగా నియమించారు. ఈయన అంతే..మఠం పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మఠంకు సంబంధించిన కార్యకలాపాలపై దృష్టి సారించిన దాఖలాలు లేవని తెలుస్తోంది.

మఠం భూములకు రక్షణ ఏది?

దేశంలోనే ఏ మఠానికి లేనన్ని భూములు శ్రీ స్వామి హథీరాంజీ మఠంకు ఉన్నాయి. దశాబ్దాల కాలంగా ఈ మఠంకు సంబంధించిన భూములను లీజుల రూపంలో పొంది.. అటు తరువాత కోర్టులను ఆశ్రయించి అన్యాక్రాంతం చేసిన దాఖలాలు అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా తిరుపతి చుట్టుపక్కల ఉన్న నియోజక వర్గాలలో ఈ మఠానికి సంబంధించి విలువైన భూములు ఉన్నాయి. వీటికి రక్షణ కల్పించే పటిష్టమైన వ్యవస్థను దేవాదాయ శాఖ అధికారు లు ఎందుకు తీసుకోలేకపోతున్నారనే విమర్శ లూ లేకపోలేదు. మఠం భూములను కాపాడు తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలోనే ప్రకటించారు. ఇందుకు పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేయకపోతే ఇప్పటికే భూ కబ్జాదారుల చేతిలోకి వెళ్లిన మఠం భూములను వెనక్కి తీసుకొచ్చే వ్యవస్థ నేడు అనివార్యంగా కనబడుతోంది. ఐఏఎస్ అధికారి మఠం బాధ్యతలు చేపడితే మఠం భూముల రక్షణకు పటిష్టమైన వ్యవస్థను రూపకల్పన చేసే అవ కాశాలు ఉన్నాయి. తరిగిపోతున్న మఠం భూము లను, భూ అక్రమార్కుల నుండి కాపాడే చర్యలు ప్రభుత్వాలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. శ్రీవారితో పాచికలాడిన హథీరాం బావాజీపై ఉన్న భక్తితో ఎంతోమంది ఆనాడు భూదానాలు చేశారు. అయితే భక్తితో దానం చేసిన భూములను కాపాడడానికి మాత్రం ప్రభుత్వం ఎందుకు ముందడుగు వేయలేకపోతోంది? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇదే తిరుమల శ్రీవారి ఆస్తులకు సంబంధించి ఏదైనా అన్యాక్రాంతం జరిగితే వెంటనే స్పందించే రాజకీయ నాయకులు శ్రీవారికి భక్తుడైన హథీరాం బావాజీ మఠం భూముల విషయంలో ఎందుకు కలుగజేసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ఏ చిన్న సంఘటన జరిగినా భూతద్దంలో చూపుతూ ఆ సంఘటనతో తమ వ్యక్తిగత ప్రచారాన్ని పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు.

మఠం సిబ్బందికి రక్షణ కరువు

శ్రీ స్వామి హథీరాంజీ మఠం భూములను దశాబ్దాలుగా రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యంగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారనే విమర్శలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో మఠం భూములను ఆక్రమిస్తున్నారని వచ్చే సమాచారంతో మఠం సిబ్బంది ఆ సంఘటన ప్రాంతానికి వెళితే మఠం సిబ్బందిని సైతం బంధించి భౌతిక దాడులు చేసి తీవ్రమైన హెచ్చరికలు చేసిన సంఘటనలూ ఇటీవల వెలుగులోకి వచ్చాయి. దీంతో పటిష్టమైన వ్యవస్థ, ఆక్రమణలను అడ్డుకోవడానికి అవసరమైన అధికారాలు లేకపోవడంతో మఠం భూముల రక్షణ గాలిలో దీపంలా మారిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హథీరాంజీ మఠం భూముల రక్షణకు ఐఏఎస్ అధికారిని నియమించి, పటిష్టమైన వ్యవస్థను తీసుకొస్తే భవిష్యత్ తరాలకు మఠం భూములు మిగులుతాయన్నది వాస్తవం. ఆ దిశగా చర్యలు తీసుకుంటారా? అనేది వేచి చూడాల్సిందే.

అప్రమత్తంగా వుండాలి

చిరుత సంచారంపై ఎస్వీయూ అధికారుల హెచ్చరిక

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం హెచ్ బ్లాక్ వద్దలో చిరుత కనిపించినట్లు విద్యార్థులు తెలపడంతో వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుదర్శన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే ఎస్వీయూ ఉన్నతాధికారులు వర్సిటీలలో చిరుత పులి సంచారంపై ప్రమాద హెచ్చరిక బోర్డులను నెలకొల్పారు. విద్యార్థినివిద్యార్థులు, వర్సిటీ ఉద్యోగులు రాత్రి 7 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు సంచరించవద్దని వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు ఆదేశాలు జారీ చేశారు. చిరుత ఉనికి ఎదురైతే ఫారెస్ట్ అధికారులైన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్ బి ఓ) – 9440090809, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్(ఎఫ్ ఎస్ ఓ) – 9492549171 ల ఫోన్ నెంబర్లుకూ సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి

అధికారులకు కమిషనర్ మౌర్య ఆదేశం

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని అధికారులను తిరుపతి నగర కమిషనర్ ఎన్ మౌర్య ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఎస్‌టివి నగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను మంగళవారం ఉదయం ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ ఎన్ మౌర్య పరిశీలించారు. సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్' వచ్చిన ఫిర్యాదుల మేరకు కార్పొరేటర్ ఆంజనేయులు తో కలిసి పరిశీలించారు. ప్రధాన దారులతో పాటు, సందుల్లో పారిశుధ్య పనులు పరిశీలించగా మురుగు కాలువలు పాడై , చెత్త నిల్వ ఉండడంతో సంబంధిత అధికారులను దీనిపై దృష్టి సారించాలని మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన వీధులే కాకుండా చిన్నచిన్న వీధుల్లో కూడా మురుగునీటి కాలువలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని ఆదేశించారు. మురుగునీటి కాలువలు, రోడ్లు మరమ్మతులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, దుకాణదారులు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మీ ఇంటి వద్దకు వచ్చే తమ సిబ్బందికి చెత్త ఇచ్చి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిఈ లలిత, డిసిపి మహాపాత్ర, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

చెప్పేదొకటి.. చేసేదొకటి!

- నేడు శివరాత్రి ఉత్సవాలపై సమన్వయ సమావేశం
- హాజరు కానున్న కలెక్టర్
- ఈ సారైనా సామాన్యులకు పెద్ద పీట వేస్తారా?
- వీఐపీల సేవలోనే తరిస్తారా..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కోసం దేవస్థానం అధికారులు తర్జన భర్జనలు పడతారు. సమావేశాలు, సమీక్షలు, పరిశీలనలు, తనిఖీలు అన్నీ నిర్వహిస్తారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేస్తారు. సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని పెద్దపెద్ద మాటలు చెబుతారు. క్యూలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామనీ, త్వరగా దర్శనం చేయిస్తామనీ, సురక్షితంగా బయటకు పంపుతామని రొటీన్ డైలాగులు చెబుతారు. భక్తులకు ఎలాంటి సమస్యా రాకుండా చూస్తామని రాజకీయ నాయకుల్లాగా హామీలిస్తారు. అయితే మహాశివరాత్రి రోజుకు ఇవేవీ కనిపించవు. క్యూలో భక్తులు నిస్సహాయంగా, నీరసిస్తున్నా వాటిని కళ్లప్పగించి చూడాల్సిందే.

సామాన్యులకు ముక్కంటే దిక్కు!

కొన్ని శాఖల ప్రభుత్వ అధికారులు గుంపులు గుంపులుగా అడ్డదారుల్లో దౌర్జన్యం చేసి దర్జాగా వెళ్లి దర్శనం చేసుకుంటారు. బందోబస్తులో ఉన్న పోలీసులు కూడా వారికి సహకారం అందిస్తారు. సామాన్య భక్తులకు, ప్రెస్ వారికి ఎలాంటి సహాయం ఉండదు. సహకారం అంతకన్నా ఉండదు. పైగా బెదిరింపులు. హామీలిచ్చిన దేవస్థానం అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరు. సామాన్య భక్తులకు దిక్కులేకుండా నిస్సహాయులవుతారు. మహాశివ రాత్రి ఉత్సవాలతో పాటు ఆడికృత్తిక, విజయదశమి, కార్తీకమాసం లాంటి ఉత్సవాలు దేవస్థానంలో జరుగుతూనే ఉంటాయి. వీటి కోసం విద్యుత్ దీపాల అలంకరణ పేరుతో లక్షల రూపాయల నిధులు వృథా అవుతున్నాయి. దేవస్థానమే విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టే అవకాశాలున్నా నాయకులు, కాంట్రాక్టర్ల సేవలో తరించే అధికారులు ఆ పనులు చేయరు. విద్యుత్ దీపాలను దేవస్థానమే కొనుగోలు చేసి శాశ్వత అలంకరణ చేసే అవకాశం ఉంది. మరుగుదొడ్లు, మూత్ర శాలలు ఉండవు. కానీ కాంట్రాక్టర్లకు ఉపాధి కల్పించడానికి అధికారులు అలాంటి పనులు చేయరు. మహాశివరాత్రికి ప్రత్యేక దర్శనం టికెట్లను ఒకటి, రెండు రోజులు ముందు నుంచి విక్రయిస్తారు. ఒకే కౌంటర్ ఏర్పాటు చేస్తారు. రద్దీ పెరిగితే కౌంటర్ మూసేస్తారు. మళ్లీ తెరుస్తారు. రద్దీ ఉంటే మళ్లీ మూతే. భక్తులతో అధికారులు ఈ విధమైన దాగుడుమూతలు ఆడుతారు. వారం రోజులు ముందు నుంచే ప్రత్యేక టికెట్లు అమ్మకం చేపడితే బాగుంటుంది. నాలుగు గోపురాల వద్ద కౌంటర్లను ఏర్పాటు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది. రాత్రికి రాత్రి నిర్ణయాలు కాకుండా భక్తులు ఏ ద్వారం నుంచి రావాలి ఎటువైపు వెళ్ళాలి అనే నిర్ణయాలు ముందుగానే ప్రకటించాలి. విధి నిర్వహణకు వచ్చే పోలీసు అధికారులు, సిబ్బందికి భక్తులతో ఏ విధంగా మెలగాలో సూచించాలి. ఉత్సవాల ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలి. కొన్ని పనులు ఉత్సవాలు అయిపోయినా జరుగుతూనే ఉంటాయి. సమీక్ష సమావేశాలు, సమన్వయం సమావేశాలు మొక్కుబడిగా కాకుండా వాస్తవ పరిస్థితులపై జరిపి గతంలో జరిగిన లోపాలపై చర్చించి వాటికి పరిష్కారం చూపాలి. విఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి ముందుగా వారిని ఒక ప్రాంతంలో కూర్చోబెట్టి పంపే ఏర్పాట్లు చేయాలి. ప్రముఖుల కోసం అధికారులు ఎదురు చూసే విధానం ఉండకూడదు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లులకు ప్రత్యేక సౌకర్యం కల్పిస్తే అందరూ హర్షిస్తారు. తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం దేవస్థానం కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు. అధికారులు ఈ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని భక్తుల కోరుతున్నారు.

పెళ్లై ఒక్క రోజు కాకముందే

పెళ్లి కుమార్తె ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న ఆర్తి

ప్రజాశక్తి -సత్యవేడు : పెళ్లై ఒక్కరోజైనా కాకముందే పెళ్లి కూతురు ఆత్మహత్యకు పాల్పడి అందరినీ కలచివేతకు గురి చేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటుసుకుంది. సత్యవేడు మండలం ఆంబాకం గ్రామానికి చెందిన సూర్య (22), ఆర్తి (20) లకు వివాహమై ఒక్కరోజైనా గడవకముందే పెళ్లి కుమార్తె ఆత్మహత్య చేసుకోవడం ఆ ప్రాంత ప్రజలను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. పోలీసుల కథనం మేరకు.. ధనంజయ, రతిల కుమార్తె ఆర్తి చెన్నై తిరువేర్కాడు ప్రాంతానికి చెందినవారు. ఆంబాకం వాసి సూర్య వరుసకు మేనమామ కావడంతో కుటుంబ పెద్దలు తీర్మానం మేరకు సోమవారం ఉదయం వివాహం చేసుకున్నారు. రాత్రి ఆంబాకంలోని అత్తవారింటికి చేరుకుంది. ఏ పరిణామాలు చోటు చేసుకున్నాయో ఏమో రాత్రి ఆర్తి ఉరి వేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వాస్పత్రి తరలించారు. అప్పటికే ఆర్తి మృతి చెందింది. స్థానిక ఎస్ఐ ఓ రామస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చియ్యవరంలో వైద్య శిబిరం

- పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు
- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని చియ్యవరంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 'ప్రజాశక్తి'లో 'జ్వరం గుప్పెట్లో చియ్యవరం' అనే శీర్షికన కథనం వెలువడింది. స్పందించిన వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు హుటాహుటిన వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి స్విమ్స్ నుంచి నిష్ణాతులైన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. సుమారు 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి జ్వరాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యాధుల నివారణ పై అవగాహన కల్పించారు. చియ్యవరంలో జీరో కేసులు నమోదయ్యే వరకు వైద్య శిబిరాలు కొనసాగాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ వైద్యాధికారులను ఆదేశించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన కాసరం వైద్యాధికారి తీరుపై మండిపడ్డారు. అనంతరం ఆయన డిపిఓతో కలిసి గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం నీటి నమూనాలను పరీక్షలకు పంపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ మృదులవాణి, జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్, డి ఎల్ పి ఓ ప్రభాకర్ రెడ్డి, డీపీఎంయు శ్రీనివాసులురెడ్డి, సిమ్స్ వైద్యులు రమాదేవి, విజయ్ కుమార్, రవికుమార్, షకీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి అంకయ్య, సర్పంచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రిజిస్ట్రారుపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ఎస్వియు విసి అప్పారావుకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో రిజిస్ట్రారుగా విధులు నిర్వహిస్తున్న సాంఖ్యక శాస్త్రం ఆచార్యుల భూపతి నాయుడు పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘాలపై సమానత్వ ధోరణి చూపాలని వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి అప్పారావుకి ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆచార్య భూపతినాయుడు రిజిస్ట్రార్ అయినప్పటి నుంచి ఏక పక్షధోరణిలో వ్యవహరిస్తున్నారని, ఎస్ఎఫ్ఐ 5వ మహాసభకు ఆడిటోరియం పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, తమ పేరు, చిత్రాలు బ్యానర్లో వేసే విద్యార్థి సంఘాలకు మాత్రమే సెనేట్ హాల్ ఇస్తున్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేసే మోసాలను విద్యార్థులకు తెలుపుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ సంఘానికి వర్సిటీలో సెనేట్ హాల్ కాని, ఆడిటోరియం కాని ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో వున్న మినీ ఆడిటోరియంనూ ఇవ్వకుండా చేస్తున్నారన్నారు. అంతే కాకుండా యూనివర్సిటీలో ఏవైనా టెండర్లుంటే వాటిని గుట్టు చప్పుడు కాకుండా తమ సామాజిక వర్గానికి చెందిన లేదా అధికార పార్టీకి చెందిన వాళ్లకి తక్కువకే కట్టబెడుతున్నారని, హాస్టల్ మెస్‌ల్లో విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోకుండా అన్ని మెస్‌ల్లో ఒకే మెనూ పాటించాలని, ఆ మెస్‌లకు సంబంధించి టెండర్లన్నీ తమ వారికే ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. సాయంత్రం అయిదు దాటితే వర్సిటీతో ఎలాంటి సంబంధంలేని వ్యక్తులను తన ఛాంబర్లో కూర్చోపెట్టి సంభాషణలు కొనసాగి స్తున్నారని, 'ఎప్పుడు ఎవరిని ఉద్యోగంలో నుంచి తొలగించాలా?' అని చర్చిస్తుండటం ఏమాత్రం సరి కాదన్నా రు. ఆడిటోరియం అనుమతి తమకు ఎందుకు ఇవ్వలేదని ఎస్ఎఫ్ఐ నాయకు లు ప్రశ్నించగా 'మీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నా రు..ప్రభుత్వం చేసే మోసాలు మీకు అనవసరం అనే విధంగా సమాధానం ఇస్తున్నాడన్నారు. ఇకపై ఆయన ప్రవర్తన మార్చుకోక పోతే భవిష్యత్తులో తీవ్రమైన ఉద్యమాలు చేయాల్సి వస్తుందని, ఆయన రాజీనామా చేసేవరకు పోరాడుతామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు ప్రతి విద్యార్థికీ అందజేసేలా ఎస్ఎఫ్ఐ పోరాడు తుందన్నారు. వర్సిటీలో జరిగే ప్రతి తప్పును ప్రశ్నిస్తామని, రిజిస్ట్రారుకి అంతలా టిడిపిపై ప్రేమ ఉంటే తక్షణమే తమ ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ పార్టీ కండువా కప్పుకోవాలని సూచించారు. అనంతరం వర్సిటీ ఉపకులపతి అప్పారావు స్పందిస్తూ 'మీరు చేసిన ఆరోపణలపై విచారణ జరిపిస్తా.. మీ మహాసభకు అనుమతి ఇస్తున్నా..' అని అంగీకరించాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్ కుమార్, వినోద్, బాల, తేజలు పాల్గొన్నారు.

చాకలి వాని గుంట కనుమరుగు!

- ఆవులు, మేకలు, గొర్రెలకు తాగునీరు కరువు
- కలెక్టర్ స్పందించాలని స్థానికుల వినతి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: స్థానిక చాకలి వాని గుంట కనుమరుగైంది. ఓ రైతు ఈ గుంటను ఆక్రమించి పొలంగా మార్చాడు. దీనిపై ఆధారపడ్డ ఆవులు, మేకలు, గొర్రెల కాపరులు దీన్ని రక్షించి తమ జీవాలకు తాగునీటిని అందించాలని ఆవులు, మేకలు, గొర్రెల కాపరులు కలెక్టర్‌కు విన్నవించుకుంటున్నారు.

పిచ్చాటూరు మండలం కీళ్లపూడి రెవెన్యూ లెక్కదాఖలా సర్వే నెంబరు 173/7 లో పూర విస్తరణం 1.97 సెంటు మేర చాకలి వాని గుంట వుంది. దీని పక్కనే ఉన్న 14 ఎకరాలు పట్టా భూమి కలిగి ఉన్న ఓ బడా రైతు ఇటీవల పండుగ రోజే ఆక్రమించాడు. పూర్తిగా పొలంగా మార్చివేసి చక్కగా పెద్ద ఇల్లు కట్టుకొని అక్కడే మకాం వేశాడు ఆ బడా రైతు. ప్రస్తుతం ఈ భూమి విలువ 75 లక్ష రూపాయలు ధర పలుకుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూమిని, కాలవలు, చెరువులను రక్షిస్తామని గ్రామీణ ప్రాంతాల్లో గుంటలు, వాగులు, చెరువు కాలవలు ఆక్రమణకు గురి

తాగునీటి కోసం వెతుకున్న ఆవులు

ఆక్రమణకు గురైన చాకలి వాని గుంట

కాకుండా కాపాడుతామని మాట ఇచ్చింది. రెవెన్యూ వారు కాపాడాలని వాటిని సంరక్షించి ఆదుకోవాలని పలుమార్లు కలెక్టర్‌కి ఆదేశాలిస్తున్నా కింది స్థాయిలో మండల రెవెన్యూ వారికి పదేపదే చెబుతున్నా మండల స్థాయి అధికారులు మాత్రం స్పందించడంలేదు. దీంతో వాగులు, చెరువు పరిసర ప్రాంతాలు, గుంటలు, కాలువలను యథేచ్ఛగా కబ్జాదారులు ఆక్రమిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా చాకలి వాని గుంటపై పత్రికలో కథనాలు వస్తున్నా ఇప్పటికీ తహశీల్దారు కార్యాలయం తాత్కాలికంగా నోటీసు బోర్డు నాటి చేతులు దులుపుకోవడం సర్వసాధారణంగా మారింది. గుంటలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును పలుమార్లు తీసివేసి యథాప్రకారం ఆక్రమణ దారుడు పంటలు పండించుకుంటున్నాడు. చాకలి వాని గుంట కనుమరుగవడంతో మూగ జీవాలకు తాగునీరు కరువైంది. ఆవులు, మేకలు, గొర్రెలు, తదితర జీవాలకు తాగునీరు అందించేందుకు గుంటను వెతుక్కుంటూ వెళ్లినా ఫలితం లేక అవి అల్లాడుతున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ దీనిపై వెంటనే స్పందించి ఆవులు, మేకలు, గొర్రెల కోసం గతంలో ఏర్పాటు చేసిన చాకలి వాని గుంట తరహాలోనే ఉపాధి హామీ ద్వారా మరో ప్రత్యామ్నాయ గుంటను తవ్వించి ఉపాధి కూలీలకు పని కల్పించడంతో పాటు చుట్టు పక్కల పొలాలకు గుంట ద్వారా పంటను నీరు అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఈ చాకలి వాని గుంటకు పైన చెరువు నుంచి ఆరడుగులు పెద్ద కాలువ ద్వారా కింద భాగంలో వున్న చాకలి వాని గుంటకు నీరు వచ్చి చేరేదని, గుంట నుండి బోర్లు లేని వారికి ఈ నీళ్లు పొలాలకి పారి నీరు అందేదని అలాంటి గుంటను ఆక్రమించి ఆనవాళ్లు లేకుండా చేసి పొలంగా మార్చివేయడంపై పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై

కబ్జా దారుడిపై చట్టపర చర్యలు తీసుకుంటాం..

గతంలో అనేక సార్లుగా రెవెన్యూ అధికారులు ఈ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయినా ఆ రైతు బోర్డును తీసివేసి యథా ప్రకారం పంట పండించు కోవడం చట్టారీత్యా నేరం.. రెవెన్యూ రికార్డులు పూర్తిగా పరిశీలించాం..అందులోనూ చాకలి వాని గుంటగా నమోదు అయి వుంది. కలెక్టర్ ఆదేశం మేరకు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారు. రెవెన్యూ అధికారులతో చాకలి వాని గుంట వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తాం..రైతుకు నోటీసులు అందించి అందు లో ప్రవేశించకూడదు.. అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం..

- రమేష్ బాబు, తహశీల్దారు, పిచ్చాటూరు మండలం.

కబ్జా కోరల్లో కాలువ

- అన్నదాతల ఆందోళన - రక్షించాలని రైతుల అభ్యర్థన

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఆయకట్టుకు నీరందించి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకుంటున్న ఆయకట్టు కాలువ బడాబాబు కబ్జాకోరల్లో చిక్కుకుంది. దీంతో ఆయకట్టుకు నీరందడం ప్రశ్నార్థకంగా మారింది. చెరువు నిండితే కాలువ లేక పోవడంతో సాగు చేయడం రైతులకు కష్టతరంగా మారింది. చిట్టేచెర్ల గ్రామ లెక్కల దాఖలా సర్వేనెంబరు 2499 బొంతినాయనచెరువు 13 ఎకరాల 3 సెంట్ల విస్తీర్ణంలో వుంది. దీని ఆయకట్టు సుమారు 16ఎకరాల29 సెంట్లు కలిగి వుంది. ఈ ఆయకట్టుకు నీరందిస్తున్న ఈ చెరువు కాలువ మీద ఓ బడాబాబు (భూఆక్రమణదారుడు) కన్ను పడింది. అడిగే వారు లేకపోవడం, సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో బడాబాబు అనుకున్నదే తడవుగా ధ్వంసం చేసి తన భూమిలో కలిపేసుకున్నాడు. చెరువు నిండితే తమ పొలాలకు నీరందడం ఎలాగని రైతులు ప్రశ్నిస్తున్నారు. బడాబాబు అర్థ, అంగబలం, రాజకీయ నాయకుల అండ వున్న వ్యక్తి కావడంతో పది రోజుల క్రితం తహశీల్దారుకు మౌఖికంగా ఫిర్యాదు చేశారు. అక్రమ కేసులు పెడతారని, తరువాత తమ పనులు కానివ్వరని, వారిని ఎదుర్కొనే శక్తి తమకు లేదని ఆయకట్టు రైతులు తహశీల్దారుకు వివరించారు. మండల మెజిస్ట్రేట్ అయిన తహశీల్దారుతో పాటు నీటి పారుదల శాఖ స్పందించి ఆయకట్టు కాలువ సర్వే చేసి ధ్వంసమైన కాలువను పునరుద్ధరించి, చెరువు తూముకు వేసిన ముళ్లకంచె తొలగించి, కబ్జాకు పాల్పడ్డ బడా బాబుపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

కంచె వేసి ఆయకట్టు కాలువను ఆక్రమించిన దృశ్యం

రైతులకు నీరందించే బొంతినాయనచెరువు

సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల లబ్ధిదారులలో అనర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య బృందం తనిఖీ చేపట్టింది. మంగళవారం మండలంలోని సి రామాపురం, కమ్మ కండ్రిగ, నడవలూరు పంచాయతీలలో డాక్టర్ జావీద్, డాక్టర్ పి రవి బాబు, డాక్టర్ సిహెచ్ సునీల్ బాబు లతో కూడిన ప్రత్యేక వైద్య బృందం పింఛన్ల తనిఖీ చేశారు. అనంతరం ప్రత్యేక యాప్ లో లబ్ధిదారుని ఐ రిష్, వేలిముద్రలు, ఫొటోలు తీసి అప్లోడ్ చేస్తున్నారు. ఈ పింఛన్ల వెరిఫికేషన్ బుధవారం కూడా కొనసాగుతుందని వైద్య బృందం తెలిపింది. 27వ తేదీ రామచంద్రాపురం మండలంలో పింఛన్ల పరిశీలన ముగిస్తామని వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపీఆర్డీ చంద్రశేఖర్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ ఆఫీసర్ గురుమూర్తి, దుర్గేశ్వర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికెట్స్ ప్రదానం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ పొల్గొన్న వారికి మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్యాధికారి డాక్టర్ యు అన్వేష్ సర్టిఫికేట్లను మంగళవారం ప్రదానం చేశారు. ప్రతి ఆహార సంబంధమైన వ్యాపారస్తుడు ఫోస్టాక్ శిక్షణ పొందిన హోటల్స్, ఇతర ఆహార సంస్థల యజమానులకు గత నెలలో తిరుపతిలోని డిఆర్పి మీటింగ్ హాలులో ఒక్కరోజు ఇచ్చిన కార్యక్రమాన్ని కెవిఐపిఎం సౌత్ ఇండియా టీం నిర్వహించారు. ఇందులో శిక్షణ పొందిన వారందరికీ తిరుపతి మున్సిపల్ కార్యాలయంలోని హెల్త్ ఆఫీసర్ చాంబర్ అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కె వి ఐ పి ఎం ఎగ్జిక్యూటివ్ సీఎం దొరస్వామి, పి లలిత, కన్యయ్య, హోటల్, ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్, బేకరి, సమోసా, జిలేబి స్వీట్స్, టీ స్టాల్, చిప్స్, చికెన్ పకోడా, బజ్జీ సెంటర్స్, జూస్ సెంటర్స్ బిర్యానీ పాయింట్స్, జూస్ సెంటర్స్, మెస్ యజమానులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి: ఏవో

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బిన్ కండ్రిగ మండలంలో ఆదివారం ఉదయం వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాదరావు ఈ పంట నమోదు, ఈ కేవైసీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కాటూరు గ్రామ రైతులు ఈ పంట ఎన్పిఎస్ఎస్ యాప్ ఉపయోగాల గురించి తెలిపారు. కల్లివెట్టు గ్రామ రైతులతో ధాన్యం కొనుగోలు గురించి, మార్కెట్ ధర గురించి అడిగి తెలుసుకున్నారు.

క్రైం న్యూస్

సెల్ ఫోన్ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సెల్ ఫోన్ల దొంగలను టూ టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి యాభై సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నరసింహమూర్తి మీడియాతో మాట్లాడుతూ స్థానిక బసవయ్య పాలెం నుండి సర్కిల్ వద్ద సాధారణ గస్తీ చేస్తున్న పోలీసులను తప్పించుకుని వెళ్లేందుకు ఓ కారు ప్రయత్నించింది, దీంతో పోలీసులు కారును వెంబడించి అందులో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారిని విచారించగా ఆ వ్యక్తులు సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారన్నారు. వారి వద్ద నుండి రూ.10.48 లక్షలు విలువ కలిగిన యాభై సెల్ ఫోన్లను, కారును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారిలో కర్నూలుకు చెందిన వెంకట సాయి, మురళి, అనంతపురానికి చెందిన సాయి శివ, హైదరాబాదుకు చెందిన అరుణ్ పాల్ లు ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని తెలిపారు. వీరిలో బాలాజీని అరుణ్ కు బోస్టేర్ స్కూలుకి పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సెల్ ఫోన్ దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సీఐ వెంకటేశులు, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

రాజీవ్ రంజన్ మిశ్రాకు సన్మానం

ప్రజాశక్తి - నారాయణవనం: మంగళ వారం చిత్తూరులో నిర్వహించిన ఎస్సీ ఉప కులాల వర్గీకరణ సమావేశానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుపతి జేసీ శుభం బన్సల్, జిల్లా ఎస్పి పాల్గొన్నారు.

రాజీవ్ రంజన్ మిశ్రాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

డీఎస్పీకి సన్మానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు సబ్ డివిజన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గీతా కుమారిని మాజీ డివిఎంసి సభ్యులు ఆరవ పార్వతయ్య, దాసరి వెంకటేశ్వర్లు, మాల మహానాడు గూడూరు డివిజన్ అధ్యక్షులు దాసరి కృష్ణ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆళ్వార్ దాస్‌కు నివాళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి కరకంబాడి రోడ్డులోని వినాయకసాగర్‌లో వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రి సుంకర ఆళ్వార్ దాస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మంగళవారం పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆళ్వార్ దాస్ సేవకు ప్రతిరూపం అని, వాకర్స్ ఇంటర్నేషనల్ ను ఆంధ్రప్రదేశ్ లో స్థాపించి నేటికి కొన్ని వేల అసోసియేషన్లు ఏర్పడడానికి కారకు రయ్యారని తెలిపారు. ఈ వాకర్స్ అసోసియేషన్ల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్య అభివృద్ధిపై దృష్టి సారించేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సమాజసేవకు నడుం కడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, వినాయకసాగర్ వాకర్స్ ప్రతినిధులు రామస్వామి, సాయి కృష్ణంరాజు, సుబ్రహ్మణ్యం రాజు, నరసింహయ్య, శాంతి, చంద్ర, యోగమాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం అడవి కోడియంబేడు పంచాయతీలో పరిధిలో సర్పంచ్ కిరణ్‌కుమార్ నాయుడు అధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం పశుసంవర్ధక శాఖ డాక్టరు మంజుల మంగళవారం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి 90 ఆవులు, 102 మేకలకు వైద్యం అందించే మందులు ఇచ్చారని, మిగిలిన పాడి రైతులకు కూడా తమ ఆవులు, మేకలు, బర్రెలను, , గొర్రెలకు ఉచిత వైద్యం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు కె విజయ్ కుమార్, హేమంత్, మోహన్, దామోదరం పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి: ఎంఎవో

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఎంఎవో ధనలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక రంగన్నగారిగడ్డ, చిన్నగొట్టిగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎంఏఓ ధనలక్ష్మి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు పండించిన పంటను నమోదు ఆర్ఎస్‌కె సిబ్బందికి చెప్పి చేసుకోవాలని సూచించారు. వరి, ఉలవ పంటలను పరిశీలించి పంటలలో పాటించవలసిన మెలకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధి జగనన్నకే సాధ్యం: జెడ్‌పిటిసి

ప్రజాశక్తి- పెళ్లకూరు: మహిళల అభివృద్ధి జగనన్నకే సాధ్యమని పెళ్లకూరు మండలం జెడ్పిటిసి నన్ను ప్రిస్కిల్లా పేర్కొన్నారు. బెల్ట్ షాపుల నియంత్రణ, సూపర్ సిక్స్ పథకాల ఫెయిల్యూర్‌పై మహిళల పోరుబాటను పెళ్లకూరు మండలంలోని రోసనూరులో మంగళవారం నిర్వహించడం నిర్వహించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెళ్లకూరు మండలం జడ్పిటిసి నన్ను ప్రిస్కిల్లా, వైస్ ఎంపీపీ సుధారాణి ఆధ్వర్యంలో బెల్ట్ షాపుల నివారణపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అమలైన థకాలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ ఎన్‌డి సి సి బి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కామిరెడ్డి రాజారెడ్డి, జనార్ధన్ రెడ్డి, సత్యం రాజు మండల నాయకులు ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలికల బంగారు బాల్యాన్ని కాపాడండి..

ప్రజాశక్తి- ఏర్పేడు: బాలికల బంగారు బాల్యాన్ని కాపాడాలని కోరుతూ రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్, చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫోరం ఆర్థిక సౌజన్యంతో పాపానాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కళాశాలలో బాలికల భద్రత, ఆరోగ్యం, విద్యపై రూపొందించిన పోస్టరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మంజూష, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఈ మధురిమ, పీహెచ్ఎన్ అన్నపూర్ణ, సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం, మండల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

జేఈఈ పరీక్షా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని విద్యానగర్ ఎన్ బి కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జే ఈ ఈ మెయిన్స్ పరీక్షలు బుధవారం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్, గూడూరు డీఎస్పీ గీతా కుమారిలు పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి వసతుల కల్పనను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కోట తహశీల్దారు కే జె జె రావు, ఎంపిడిఓ ఏకొల్లు వేణు, ఎన్ బి కే ఆర్ ఐ ఎస్టీ డైరెక్టర్ డాక్టర్ వి విజయకుమార్ రెడ్డి, ఎస్ ఐ పవన్ కుమార్, ఎన్ బి కే ఆర్ సిబ్బంది ఉన్నారు.

రేపు టీఎన్ఎస్ఎఫ్ రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు లోకేష్ జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద 23 వ తేదీ తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, పార్టీ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆనంద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై స్పందన

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో త్రివిక్రమరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజింగ్ న్యాచురల్ ఫామింగ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రైతుల పండించిన పంటను ఏటీఎం మోడల్ వేసిన కూరగాయలు, ఆకుకూరలు స్పందనలో విక్రయించనున్నారన్నారు. వాటి ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భానుప్రియ, వెంకటాచలం, జయలక్ష్మి , ఆశ రజిని, రేవతి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులకు ఎస్ఈ దిశా నిర్దేశం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: పట్టణ విద్యుత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ పి సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలన్ని పరిగణలోకి తీసుకొని ఏర్పాటు చేయవలసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాల మీద పట్టణ పరిధిలోని విద్యుత్ ఏడీలకు, ఏఈలకు దిశా నిర్దేశం వేశారు. తిరుపతి పట్టణ అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలకు ప్రతిపాదనలను సమీక్షించారు. ఈ సమావేశానికి పట్టణ ఈ.ఈ వి చంద్రశేఖర రావు , టెక్నికల్ ఈఈ వాసవిలత, తిరుపతి టౌన్ డివిజన్ ఏడిలు పాల్గొన్నారు.

ఆర్థిక ప్యాకేజీ అభినందనీయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్థికంగా బలపడేందుకు కేంద్ర ప్రభుత్వం 11,440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం అభినందనీయమని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎందరో బలిదానాలతో సాధించుకున్న విశాఖపట్నంలోని ఉక్కు కర్మాగారం నష్టాల బాటలో నడుస్తోందని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రైవేటీకరణ చేస్తున్నట్లు ప్రకటించిందని, దీంతో ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకూడదని కేంద్ర ప్రభుత్వంపై టిడిపి ఒత్తిడి చేస్తూ అనేక ఉద్యమాలు ఉక్కు కార్మికుల సంఘాలతో కలిసి నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పర్యాయాలు ఢిల్లీ పర్యటించి కేంద్ర మంత్రుల ను కలిసి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయవద్దని కర్మాగారానికి ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని కోరారని తెలిపారు. కేంద్ర క్యాబినెట్ 11,440 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు వారు సాధించిన ఘనతగా మీడియా సమావేశం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు , బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీం, ఇజ్రాయిల్ కుమార్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు నియోజకవర్గ పరిధిలో క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తూ గోల్డ్ మెడల్స్ సాధిస్తుండడం ఆనందంగా ఉందని వారిని ప్రోత్సహించేందుకు తాను ముందుంటానని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గూడూరు నియోజ వర్గానికి చెందిన క్రీడాకారుడు తనూజ్ తేజను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మంగళవారం అభినందించారు. గూడూరు నియోజకవర్గం కోట మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన సెనగ తనూజ్ తేజ క్రీడాకారుడు గత సంవత్సరం నవంబరులో భువనేశ్వర్‌లో నిర్వహించిన 39 నేషనల్ జూనియర్ మీట్ 80 మీటర్స్ హ్యాండిల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఆ క్రీడాకారుడిని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల నగదు బహుమతిగా అందిస్తుందని ఈ క్రీడాకారునికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున నగదు బహుమతి అందేలా తాను ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నట్లు ప్రకటించారు . నేటి యువత చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే అనేక అవకాశాలు లభిస్తాయని సూచించారు.

క్రీడాకారుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి -నారాయణవనం: స్విమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణవనం పిహెచ్‌సి పరిధిలోని వెంకటకృష్ణ పాళెం, కాశిమిట్టలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో నిర్వహించిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు విశేష స్పందన లభించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మహిళలు, పురుషులకు నోటి కేన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము కేన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార కేన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. 23న భీమునిచెరువు, నారాయణవనం-3, 24న ఎరికంబట్టు, నారాయణవనం-2, 27న కొండలచెరువులో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం వైద్యాధికారి డాక్టర్ రాగసుధ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, ఎంపిటిసి పొన్నుస్వామి, సర్పంచులు ఎన్.ధర్మలింగం, శశికళ అయ్యప్ప, మునికుమారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు ఎస్.జనార్దన్, ఉమాదేవి, స్థానిక నాయకులు ఎం.అర్జునయ్య, ఎం.ఆనందయ్య, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భూసేకరణను వేగవంతం చేయండి: సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ అంశాలపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. సిఎస్ సూచనల మేరకు అన్ని రకాలుగా చర్యలు చేపడతామని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ వివరించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ,అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ, అటవీ, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన కలెక్టర్లు, జెసిలతో వీడియో సమావేశం నిర్వహించగా కలెక్టర్ జిల్లా సచివాలయం నుండి హాజరయ్యారు. ఈసమావేశంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మి, ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అదనపు పిసిసిఎఫ్ రాహుల్ పాండే,ఎన్ హెచ్ ఎఐ రీజనల్ అధికారి ఆర్కె సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేశ్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలు వర్చువల్ గా పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూలులో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతి బైరాగి పట్టెడలోని శ్రీచైతన్య స్కూల్ ఐపిఎల్ బ్రాంచ్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా భేటీ సమ్మాన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల నుండి అన్నమయ్య సర్కిల్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఆడపిల్లలపై అఘాయిత్యాలను ఎలా అరికట్టాలి? అనే అంశంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ తమ్మీమ్ అహ్మద్ మాట్లాడుతూ ఆడపిల్లల్ని గౌరవిద్దాం.. సమాజ అభివృద్ధికి తోడ్పడుదామని సూచించారు. 'ఆడపిల్లను కాపాడుదాం - కుటుంబాన్ని రక్షిద్దాం..' అని విద్యార్థులకు తెలిపారు. సమాజంపై అవగాహన కల్పించిన విద్యార్థులను ఏజిఎం సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవిబాబు , డీన్, వివిధ విభాగాల ఇన్‌ఛార్జులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐను సన్మానిస్తున్న శ్రీ చైతన్య స్కూలు సిబ్బంది

ఉక్కుకు ఆర్థిక భరోసాపై హర్షం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఆర్థిక భరోసా అభినందనీయమని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం మంజూరు చేయనుందని తెలిపారు. దీనిపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదన్నారు.

ముస్లింలకు పెద్ద పీట: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలోని ముస్లింలకు పెద్దపీట వేయనున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని ఈదులగుంట ఈద్గాను సందర్శించారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. గత ప్రభుత్వం పట్టించుకోవడంతో షాదీ మహల్ శిథిలావస్థకు చేరుకుందన్నారు. షాదీ మహల్ కు మరమ్మతులు చేయిస్తామనీ, వుజూ ఖానా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.

సహజ వ్యవసాయ ఉత్పత్తులే ఆరోగ్యదాయకం: విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వ్యవసాయంపై యువతలో సానుకూల మార్పు తీసుకువచ్చేందుకే కాకుండా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, చేసే విధానాలపై ఈ నెల25వ తేదీ వెయ్యి మంది విద్యార్థులకు, 28 న వెయ్యి మంది రైతులకూ సుభాష్ పాలేకర్స్ ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించనున్న కార్యశాల పోస్టర్‌ను వర్సిటీ ఇన్‌ఛార్జి విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్ ఆచార్య సీఎన్ రాయుడు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కేటీ రామకృష్ణారెడ్డి, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ పాకనాటి హరికృష్ణ లు ఆవిష్కరించారు. 2న నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ముఖ్య అతిథిగా, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, 28న రైతు కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు శాప్ ఛైర్మన్ రవి నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతీ సింథటిక్ ఎరువులు, పురుగు మందులు, జన్యుపరంగా మార్పు చెందిన వంగడాల వాడకానికి ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానం అనీ, తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడి, తెగుళ్ళ, వ్యాధులను నియంత్రించి, జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించి ఆరోగ్యకర మైన ఆహార ఉత్పత్తులను సాధించవచ్చన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు మాట్లాడుతూ ఈ రకమైన ప్రకృతి వ్యవసాయానికి కంపోస్టింగ్ వంటి సహజ పద్ధతుల ద్వారా నేల సంరక్షించబడి పునర్జీవనం అవుతుందన్నారు. పంట మార్పిడి, అంతర పంటలు, జీవామృతాలు, వేప నూనె తదితరాల వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ గంగాధర్, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, వృక్షశాస్త్ర ఒప్పంద అధ్యాపకుడు డా. వేణు, డా.ఆదిశేషయ్య, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, చంద్ర మోహన్, పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌వియు విసి అప్పారావు

మహిళా వర్సిటీలో విజయ సోపాన యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వావిద్యాలయంలో విజయ సోపాన యాత్రను ఇన్‌ఛార్జ్ విసి ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజనీ జెండా ఊపి ప్రారంభించారు. ఉద్యోగం పొందడంలో వెనకబడుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ బృహత్తర కార్యక్రమం చేయతలపెట్టిన వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పైడి అంకయ్య సేవలు అభినందనీయమనీ విసి ఆచార్య ఉమ అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని ఎలా సాధించాలో వారికి అవగాహన కల్పించి మార్గదర్శిని అనే పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, విజయకుమార్, మధుసూదన్, జూనియర్ ఛాంబర్ హర్షవర్ధనరెడ్డి , శేషసాయి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ ట్రైనర్స్ వసుధ, మునీంద్ర, జ్యోత్స్నా, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు తహసున్నిసా బేగం, బాషా సిరివెళ్ల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : నారాయణ విద్యా సంస్థలు నిర్వహించిన అంతర కళాశాలల ముగింపు ఉత్సవాన్ని శ్రీనివాస మంగాపురం లోని నారాయణ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసంస్థల డైరెక్టర్ గంటా రవితేజ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు కేవలం పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకుల సాధనలోనే కాక విద్యార్థులను అన్ని రంగాలలో అత్యుత్తమంగా నిలిపేందుకు, మానసికోల్లాసాన్ని కలిగించేందుకు క్రీడలను విధిగా ఒక పాఠ్యాంశంగా చేర్చినట్లు తెలిపారు. మరో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడాకారులకు తమ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, ప్రోత్సాహాన్ని వివరించారు. డీజీఎం కొండలరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 15 కళాశాలల్లోని పదివేల మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని,విద్యార్థి దశలో క్రీడల ఆవశ్యకత ను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ డీన్స్ , ఏజిఎంలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తోపుడు బండ్లు వితరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దళిత బహుజన్ రీసోర్స్ సెంటర్, టేట్రా ప్యాక్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఎలాంటి ఆదరణకు నోచుకోక కాగితాలు ఏరుకునే(వేస్ట్ పికర్స్)కు ఉచితంగా త్రిచక్ర వాహనాలు, తోపుడు బళ్లను అందించారు. తిరుపతి నగర పరిధిలోని యూత్ హాస్టల్ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మెప్మా టీఎంఎం మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిరుపేదలైన 16 మంది వేస్ట్ పికర్స్ 3 చక్రాల వాహనాలు, 5 తోపుడు బండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన్ రీసోర్స్ సెంటర్ డెప్యూటీ డైరెక్టర్ చుక్కా అనిల్ కుమార్, ఆ సంస్థ ఏరియా కోఆర్డినేటర్ సురేష్, ఉదయ్ కుమార్, తేజశ్రీ సిబ్బంది ఏబి.మహేష్, జి.శ్రీరాములు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): రైతన్నలకు చెందిన పాడి పశువుల సంక్షేమానికి ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నారావారిపల్లి పశు వైద్యులు డాక్టర్ వంశీ అన్నారు. చంద్రగిరి మండలం లోని కొండరెడ్డి కండ్రిగ, ఎగువ కూచివారిపల్లి గ్రామాల లో వైద్య శిబిరాలు నిర్వహించారు. 536 జీవాలకు వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. దీని వల్ల 51 మంది రైతులు లబ్ధి పొందినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, సహాయకులు ,పాడి రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: ఎస్‌సి వర్గీకరణ రద్దు చేయాలని కోరుతూ చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుత్తూరు దళిత నాయకు లు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి అపరంజి, కోశాధికారి కుప్పయ్య, మావిలయ్య పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి, మున్సిపల్ కౌన్సిలర్ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF TIRUPATI
I.P.NO. 15 / 2023

A.Bharathi ...Petitioner
Vs.
D.Kala and 5 others ...Respondents

NOTICE TO RESPONDENTS No.1 AND 5

R1) D.Kala W/o D.Kuppalah, residing at Do.No.981, Railway Colony, Tirupati Town, Urban Mandal, Tirupati District
R5) G.Lakshmi W/o G. Kondaih, Beauty Parlor, D.No.271, 2nd floor. Opp. to. Devendra Theatre, Ashok Nagar, Tirupati Town, Urban Mandal, Tirupati District
Please take notice that the Petitioner filed the above I.P. and the matter is posted for your appearance on 10-02-2025 and if you do not appear before the above court on that day at 10.30.a.m. either in person or through your Advocate, you will be set-exparte and the matter will be decided in your absence.
Date of hearing 10-02-2025
M.VIJAYA SEKHAR
Advocate for Petitioner, Tirupati
Cell: 9701185012

IN THE HON'BLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) : TIRUPATI
I.A.No. 442 of 2022
O.S.No. 129 of 2015

K. Subbalakshmi
D. Vijayalakshmi ....Petitioners/ Plaintiffs
-Vs-
K. Ramamurthy and others ....Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS NO.5 TO 7

(5). K. Hemalatha, W/o late. Kovuru Ramamurthy Door No.18-6-267, Sundaraiah Nagar, Tirupati Urban Mandal, Tirupati District.
(6). K. Geetha W/o Ravi, Door No. 7-6-241, 1-Floor, Mitta Street, Tirupati. Tirupati District.
(7). K. Babitha W/o. Rajesh, Door No.18-6-267, Sundaraiah Nagar, Tirupati Urban Mandal, Tirupati District.
Madams,
Please take notice that the above Case stands posted to 28-1-2025 for your appearance. Do appear and file your Objections at 10.30A.M. in the above mentioned Court, else, the matter will be decided ex-parte.
Date of hearing : 28-1-2025
K. Ajay Kumar,
Advocate, Tirupati.

IN THE HON'BLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) : TIRUPATI
I.A.No. 443 of 2022, O.S.No. 129 of 2015

K. Subbalakshmi
D. Vijayalakshmi ....Petitioners/ Plaintiffs
-Vs-
K. Ramamurthy and others ....Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS NO.5 TO 7

(5). K. Hemalatha, W/o late. Kovuru Ramamurthy Door No.18-6-267, Sundaraiah Nagar, Tirupati Urban Mandal, Tirupati District.
(6). K. Geetha W/o Ravi, Door No. 7-6-241, 1-Floor, Mitta Street, Tirupati. Tirupati District.
(7). K. Babitha W/o. Rajesh, Door No.18-6-267, Sundaraiah Nagar, Tirupati Urban Mandal, Tirupati District.
Madams,
Please take Notice that the above Case stands posted to 28-1-2025 for your appearance. Do appear and file your Objections at 10.30A.M. in the above mentioned Court, else, the matter will be decided ex-parte.
Date of hearing : 28-1-2025
K. Ajay Kumar,
Advocate, Tirupati.

IN THE HON'BLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) : TIRUPATI
I.A.No. 444 of 2022, O.S.No. 129 of 2015

K. Subbalakshmi
D. Vijayalakshmi ....Petitioners/ Plaintiffs
-Vs-
K. Ramamurthy and others ....Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS NO.5 TO 7

(5). K. Hemalatha, W/o late. Kovuru Ramamurthy Door No.18-6-267, Sundaraiah Nagar, Tirupati Urban Mandal, Tirupati District.
(6). K. Geetha W/o Ravi, Door No. 7-6-241, 1-Floor, Mitta Street, Tirupati. Tirupati District.
(7). K. Babitha W/o. Rajesh, Door No.18-6-267, Sundaraiah Nagar, Tirupati Urban Mandal, Tirupati District.
Madams,
Please take Notice that the above Case stands posted to 28-1-2025 for your appearance. Do appear and file your Objections at 10.30A.M. in the above mentioned Court, else, the matter will be decided ex-parte.
Date of hearing : 28-1-2025
K. Ajay Kumar,
Advocate, Tirupati.

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE : TIRUPATI
I.A.No. 64 of 2024
O.S.No. 331 of 2024

A. Devananda Babu ....Petitioner/ Plaintiff
-Vs-
P. Guravamma ....Respondent/Defendant

NOTICE TO THE RESPONDENT / DEFENDANT

To
P. Guravamma, W/o P. Gangaiah, residing at D.No.16-490, Venugopalpuram, Renigunta Post & Mandal, Tirupati District.
Please take notice that the above I.A.No.64/2024 is posted to 18-02-2025 and the above I.A.for your appearance of next hearing on 18.02.2025 and you have appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing : 18-02-2025
Pallipattu Mani, B.A., B.L.,
Advocate